# అర్జున విషాద యోగం

కలువకొలను సదానంద

సృష్ట్యాదినుండీ మానవుడు ఏదోఒక ఈతి బాధకు లోనవుతూనే ఉన్నాడు. అనుభవంమీదట— ఎప్పటికప్పుడు తద్బాధా నివారణార్థం ఏదోనొక ఉపాయం వెతుక్కుంటూనే ఉన్నాడు. ఇది ప్రకృతి సహజ సిద్ధాంతం.

ఈతి బాధలు పలు రకాలు. అతివృష్టి, అనావృష్టి, మిడతల దండు, కరువు కాటకాలు, వరద భీభత్సాలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు, మత్కుణ మశకాది కీటకాద్యనేక ఈతి బాధలటుండనిచ్చి, ప్రస్తుతం నా పాలిట దాపురించిన ఈ సరికొత్త ఈతి బాధకు ఏమని నామకరణం చేయాలో తోచడం లేదు.

స్తంభములవంటి కాళ్ళు, పెద్ద కడుపు, ఒక తోక, చేటలవంటి చెవులు, పొడవైన తొండము, మొన దేరిన రెండు దంతములు, చిన్న కన్నులు— ఇవన్నీ కలిస్తే— అది ఒక ఏనుగు. నా పాలిటి బాధకు బ్రహ్మదేవుడు చేసిన రూపకల్పనా విధాన మెట్టిదనిన:


సుమారు ఐదుంబాతికడుగుల ఎత్తు గలిగి, నఖశిఖ పర్యంతము బ్యాటరీ సెల్లులా పొందిక గాను, కసాయి దిమ్మెలా బలిష్ఠంగాను ఉన్న విగ్రహము, విశాలము, ఉన్నతమూ అయిన వక్షము, ఆరంగుళాల వ్యాసము, ఒకటిన్నర అంగుళాల ఎత్తు గల ఒక హ్రస్వ స్తూపాన్ని జ్ఞప్తికి తేగల కంఠ వేదిక, ఆ వేదికపై అమరి పూర్ణచంద్రుని బోలిన వదనము, తద్వదనానికి సమచతురాకారాన్ని సమకూర్చుతూ— దిగువ భాగాన ప్రక్కల కుదికిన దవడలు, ఎగువడలు, ఎగువ భాగాన నడిపాపిడినుండీ ఇరువైపులకు పాయలైన క్రాపింగు, సులోచనాల లోచనాలలో నాటకీయత, నాసికా నిర్మాణంలో శిల్పం, పెదవుల గీతలలో విచిత్రలేఖనమూ— ఇవన్నీ కలిస్తే అది ఒక ఈతి బాధ! ఈ ఈతిబాధకు వ్యవహారంలో ఉన్నపేరు -- యోగానందం. యోగానందంగారు సదా ఒదులైన తెల్లటి పైజామాతోనూ, నిగనిగలాడే సిల్కు లాల్చీలలోను జీవనం చేస్తూ ఉంటారు.

యోగానందం అతని తండ్రి కొక్కడే తనూజుడు. మూడు ఇండ్లు, నాలుగెకరాల మాగాణమూ అతని ఆస్తి. ఉల్లాసం అతని ద్వితీయ కళత్రం. నాటక కళాత్మక కీర్తి కన్యకపై అతనికి మిక్కిలి మోజు.

తాను దాదాపు పదిహేను సంవత్సరాలుగా కళోద్ధారక నాట్యమండలిని నడుపుతున్నాడని యోగానందోక్తి. యువతీయువకు లెల్లరు కళోద్ధారక నాట్యమండలి ఒరపిడిలో మేటి నటులై, గొప్ప భవిష్యత్తును నిర్మించుకొనవలెనని యోగానంద సూక్తి. చాలకాలంవరకు అతని నాట్యమండలి ఉదంతం నాకు తెలియనే తెలియదు. ఆ తటాకంలో నుండి పాత నీరు తరలిపోతూ ఉండడం, క్రొత్తనీరు వస్తూ ఉండడం, కొన్ని పర్యాయాలు అది నిర్జీర్ణమై ఎండిపోవడం జరుగుతుండేవి. ఎట్టకేలకు—ఎండి బీటలువారిపోయిన ఆ చెరువు లోకి మరలింపబడిన సెలయేళ్ళు ఆరు. ఆ ఆరుగురు వరుసగా—నేను, మణి, శంకరం, రాజా, నారాయణ, చిట్టి. ఏడాది క్రిందటి ఘట్టం అది.

స్కూలుఫైనలు పూర్తిచేసి, ఉద్యోగఫల సిద్ధి కోసం రెండేండ్లుగా నిరుద్యోగవ్రత మాచరిస్తున్న తరుణంలో--యోగానందంగారి వ్యవహారదృష్టి మామీద ప్రసరించింది. ఆ దృక్కులలో ఆకర్షణ కూడ లేకపోలేదు. అతడు ముందు మా వూరిని పొగిడాడు. తరువాత మాబోటి ప్రజ్ఞావంతులైన యువకులు పూనుకుంటే వూరిపేరు మారుమూలల మార్మోగి పోగలదని సెలవిచ్చాడు. మేమందరం మిత్రులం. ఒండొరులను 'ఒరే' అనుకుంటాము. యోగానందం కూడ మమ్మల్ని





'ఒరే' అనే సంబోధిస్తాడు. మేము మాత్రం అతని పట్ల బహువచన ప్రయోగమే చేస్తాం. కారణం ఏమంటే—అతడు నలభై ఏండ్లవాడు. మా బాల్యం నుండీ మే మెరిగిఉన్నవాడు.

యోగానందం నాతో అన్నాడు—"ఒరేయ్ అర్జునరావ్ ! ఇప్పుడు సినిమాల్లోని పెద్ద నటులంతా ఎవరనుకున్నావు ? ... ఒకప్పుడు మీవంటి కుర్రవాళ్ళేనూ ! సినిమానటుడు కావాలనుకున్న వాడికి నాటకరంగం నిచ్చెన వంటిది. మంచి నటుడి కుండవలసిన లక్షణాలన్నీ నీలో ఉన్నాయి. మనం అందరం కలిసి ఒక నాటిక నేర్చుకుందాం. నాటకపోటీల్లో పాల్గొందాము. నీకు ఒకటి చెబుతున్నాను. నిజానికి నటనలో మన జిల్లావాళ్ళను మించినవాళ్ళు ఆంధ్ర మొత్తంలోనూ లేరనుకో అయితే మనం చేయవలసిం దేమంటే—అందరమూ కలిసి కృషిచేసి, ఈ సత్యాన్ని కాస్త ఋజువు పర్చడమే. శంకరం, మణి వాళ్ళంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. అదీ ఉత్సాహమంటే ! .... మరి, నువు సాయంకాలం వచ్చేసెయ్యి సుమా !...."

అతడు ప్రతి ఒక్కరితోనూ ఈ మాటలే అన్నాడు.

అందరూ పనీపాటా లేనివాళ్ళ గనుక, కాలాన్ని ఏదోవిధంగా గడపాలి గనుక, అన్నిటికంటే ముఖ్యముగా యోగానందంగారి మచ్చిక నాగుబాముకు నాగస్వరం వంటిది గనుక—నేను నా మిత్రులు పిలున్నప్పుడల్లా యోగానందం సాన్నిధ్యంలోనే మెలగటోచ్చాము.

మణి మాకొక వినోది. వైపరీత్యాన్ని చక్కగా వ్యాఖ్యానించడం వాడికొక కళ. యోగానందం లేనప్పుడు ఒకసారి నాతో యిలా అన్నాడు మణి—"ఒరే ! నువు యోగానందం కంటె పెద్దవాడివనుకో ! అప్పుడు ఆయన కలకాలం జీవించే ఉద్దేశంతో ఆయన్ని ఎలా దీవిస్తావు ?"

"ఎలా ఏమిటీ ? కలకాలం జీవించాలి అనో, దీర్ఘాయుష్మాన్భవ అనో అంటాను ...."

"నేనైతే అలా అనను, 'నీ నోరు కలకాలం వాగుతూనే ఉండాలి' అని దీవిస్తాను."అన్నాడుమణి.

గుండె కొట్టుకోవడం ఆగిపోతే మనిషి చచ్చిపోతే ! నోరు వాగడం మానితే—యోగానందం మృతుడైనట్లే !

అతడు నాటకాన్ని గురించి కొంత, నటనను గురించి మరికొంత, నాటకరంగం కోసం నటుడు చేయవలసిన త్యాగాన్ని గురించి కొండంత మాట్లాడుతాడు.

నటుడికి తల్లి, తండ్రి, గురువు, దైవం, భార్యాపుత్రులు, విద్రాహారాలు అన్నీ నాటకరంగమే ! అవివాహితుడైన నటుడికి పెండ్లి నిశ్చయమౌతుంది. ముహూర్తం నిర్ణయింపబడుతుంది. ఆ ముహూర్త సమయంలోనే పెండ్లికుమారుడికి రిహార్సల్సు ఉంటుంది. "నాన్నా ! ఈ ముహూర్తంలో సూత్రధారణ చేయలేనందుకు క్షమించాలి. నాకు రిహార్సల్సు ఉంటుంది. వేరే ముహూర్తం చూడండి" అని అతడు నిర్మొహమాటంగా చెప్పేయాలి.

ఒక ఇంట్లో నటుడు, అతని భార్య యిద్దరు మాత్రమే ఉంటున్నారు. అతని భార్య నిండు చూలాలు. ఆనాడు పొరుగూరిలో ప్రదర్శింపబడనున్న నాటకంలో అతనికి వేషం ఉంది. తీరా అతడు బయలుదేరబోతుండగా—అతని హృదయేశ్వరి "అమ్మ ! అబ్బ ! ఉం !" అంటుంది అప్పుడు. నటుడు ఆగకూడదు. వెనుదిరిగి చూడకూడదు అడుగు ముందుకే !

"ఈనాటి ప్రదర్శనలో రంగస్థలంమీద నీ శరీరం కనిపించిందంటే—ప్రేక్షకాగారం నుండి నిన్ను రివాల్వరుతో కాల్చేస్తాను" అని నటుడికి ఆకాశరామన్న ఉత్తరం వస్తుంది. అయినా అతడు తుపాకీగుండుకు అదరకూడదు, బెదరకూడదు.

ఇదంతా—యోగానందంగారి పాఠం.

త్వరలోనే—స్త్రీపాత్ర లేని ఒక సాంఘిక నాటికలో నారాయణ తప్ప తక్కినవారందరమూ పాత్రధారులమైనాము. నారాయణకు ఎందుకో నటన అంటే భయం ఆవరించింది. అయినా—పాత్రధారణ కంటే తక్కువగానటువంటి బాధ్యత అతనికి లేకపోలేదు. అతడు సర్వకల్పన చేసి చక్కగా పాటలు పాడగలడు. సన్నివేశాలనుబట్టి నాలుగు పాటలు వ్రాయడం నా వంతు, నేపథ్యంలో నుండి నాటికి గాత్రానువాదం చేయడం నారాయణ వంతు.

సాయంకాలం నాలుగున్నర కాగానే—ఒక్కొక్కరే యోగానందంగారి ఇంటి అరుగుమీదికి చేరుకునేవాళ్ళం. యోగానందం అయిదు గంటలకు తన పనులన్నీ ముగించుకుని వచ్చేవాడు. అతని కోసం ప్రత్యేకించబడిన గదిలో రాత్రి పది, పదకొండు గంటల వరకు రిహార్సల్సు, గురుబోధ జరిగేవి. రిహార్సల్సు జరుగుతున్నప్పుడు ప్రముఖ సినిమా తారాగణమంతా మా వాళ్ళల్లోనే కనిపించేది. వీరిలో చాలమందికి స్వాతిశయం కూడా తోడైంది. రాజు అప్పుడే 'రక్త కన్నీరు' ఏకపాత్రాభినయం సాధన చేస్తున్నాడు. మణి ఒకానొక ప్రఖ్యాత సినిమానటుడి భంగిమలు, హావభావాలు ప్రదర్శిస్తున్నాడు. శంకరం—కళోద్ధారక నాట్యమండలికి తాను సహాయ కార్యదర్శినని కొన్ని చోట్ల చెప్పుకుని ఉన్నాడు. ఈ అందరూ ఒక ఎత్తు. చిట్టిగాడు మాత్రమే ఒక యెత్తు. వాడి అండాకార శరీరం యొక్క నిలువు టెత్తు అయిదడుగు లుంటుంది. "ఒరేయ్ చిట్టీ ! నువ్వు చూడ ముచ్చటగా ఉన్నావోయ్ !" అంటాడు మణి.

చిట్టి నిరాడంబరంగా నవ్వుతాడు. "అంటే



# అర్జున విషాదయోగం

—హార్ట్బ్రేకింగాగున్నా నన్నవహోటే ! ఔనా ?"

వెక్కివెక్కి ఏడుస్తూ మాటలాడే ఒక స్కూలు కుర్రవాడి పాత్ర చిట్టిది. చిట్టిబాబు ఏడుపు చూచినవారికి ఏడ్పుయొక్క ప్రయోజనం హాస్యమే ననే స్థిర సంకల్పం కలుగక మానదు. చిట్టి సము ద్రపుఘోషలా, పైశాచిక భాషలా ఏడుస్తాడు. ఆ సమయంలో అతడు చూడకుండా రాజా జాలా జలంతో కనుకొలకులనుండి చెక్కిళ్ళమీదికి చారలు గీచుకుని, విచారంగా కూర్చుంటాడు. మణి రెప్ప లార్పకుండా ఏదైనా ఒక లక్ష్యంవైపు సూటిగా రెండు నిమిషాలపాటు చూస్తాడు. వాడి కన్నుల నుండి అశ్రువులు జలజలా రాలుతాయి. నాట కంలో తన మాటలు అయిపోగానే చిట్టిబాబు తిన్నగా వచ్చి, ఏడుస్తూన్న బిడ్డల్ని నోదార్చే తల్లిలా—"పిచ్చి నాన్నలారా ! వూరుకోండి !" అంటూ ఆ యిరువురి కన్నులు, చెంపలు చేతితో, అవసరమైతే తన చొక్కాతో తుడు స్తాడు. "అయితే, నావల్ల మీకు యిబ్బందే ! ప్రతి రోజూ యిలా ఏడుస్తూనే ఉంటారా ?" .... అందరూ కలిసి చిట్టిని అభినందిస్తారు. చిట్టి మాటిమాటికీ పై ప్రశ్నే అడుగుతూ ఉంటాడు. యోగానందంగారి సాంగత్యం మమ్మల్ని పూర్తిగా మరో లోకంలోకి విసరివేసిందనడానికి—చిట్టి ఒక నిదర్శనం !

సర్వకాల సర్వావస్థల్లోను మా ఘుస్తకాకాశంలో నాటకాన్ని గూర్చిన ఆలోచనావీచికలే వీస్తూ ఉండేవి. ఇదంతా యోగానందంగారి ఉపదేశ ప్రభా వమే ! అతడు కోరేది కూడ అదే.

ప్రతి సభ్యుడు కళాద్వారక నాట్యమండలి అభ్యు న్నతి కొరకు ప్రతి మాసమూ రెండేసి రూపాయల చొప్పున చెల్లించుకునే పద్ధతి కూడ రూపొం దింపబడింది. నిరుద్యోగులమైనా, రెండేసి రూపాయ లిచ్చుకోవడం మాకు పెద్ద సమస్యగా కనుపించ లేదు. మణి మాత్రం ఏకాంతంలో ఇలా వాపో యాడు.—"హేభగవాన్ ! చదువు పూర్తియైనా, నెలసరి బడిజీతం కట్టవలసిన అగత్యం తప్పలేదు కదా ?"

.... ఇట్లుండ కతిపయ దినంబులకు యోగా నందం బొక ఉత్సాహజనితంబగు సమాచారం బొండు మాకెరింగించె.

మూడు నెలలలో—రెండువందలమైళ్ళ దూరాన గల ఒక పట్టణంలో నాటికపోటీలు జరుగనున్నవి. ఉత్తమ ప్రదర్శనానికి మొదటి బహుమతి నూట పదహార్లు, రెండవ బహుమతి అర్ధనూట పదహార్లు ఇవిగాక ఉత్తమ నటీనటులకు గూడ బహుమానా లుండగలవు. "నూటపదహార్లు మనవేసార్ !" అన్నారు సభ్యులందరూ ముక్తకంఠంతో. "ఆ ఉత్తమ నటుడు మీలోనే ఉన్నాడోయ్ !" అన్నాడు యోగా నందం.

మేము ప్రదర్శించే నాటిక, అందులోని పాత్ర ధారులు మొదలైన వివరాలతో కూడిన దర ఖాస్తు, దానితోబాటు ప్రవేశరుసుము ఐదు రూపాయలు పై పోటీ నిర్వాహకులకు పంపు కోవడం జరిగింది.


తరువాత—ఆ మూడు నెలలూ ఒక మహా యజ్ఞంలా గడిచింది. ప్రతి ఒక్కడికీ నాటకం ఆద్యంతమూ కుండలీకరణాలతో సహా నోటికి వచ్చేసింది. "ఒరే అర్జునరావ్ ! ఇంత శ్రద్ధ, పట్టు దల భారత కథా పఠనంపట చూపిస్తుంటే— ఈ మూడు నాలుగు నెలతో పద్దెనిమిది పర్వాలూ కంఠస్థమైపోయి ఉండేవి ...." అన్నాడు మణి.

పోటీలు యింకా మూడువారాలుందనగా — పోటీ కార్యక్రమాన్ని తెలియజేసే సావనీర్ వచ్చింది. ముఖ్యంగా యోగానందంగారి ఉత్సాహానికి అవ ధులు లేవు. కాని, ఎంతకూ తీరని సందేహాలు కొన్ని మాకున్నాయి. ఆ పట్టణం ఉన్నది.—రెండు వందలమైళ్ల దూరంలో. పోను రాను రైలు ఛార్జీలకు, తిరిగి యిల్లు చేరేంతవరకు భోజనపు ఖర్చులకు ప్రతి ఒకడికీ పాతిక రూపాయలైనా కావాలి. పాతిక రూపాయలు మాకు గగనకుసుమం, మాకు ఇన్ని సందేహా లుండగా—యోగానందం ఉత్సాహాతిశయం చూచి ఆశ్చర్యపడ్డాము.

అయితే—యోగానందం ఈ సమస్యను చూడ పింజంత తేలికగా విడదీసేశాడు. "నేనుండగా మీకు భయం ఎందుకండ్రా—టిక్కెట్టు లేకుండా మిమ్మల్ని తీసుకుపోయి, తీసుకువచ్చే పూచీ నాది. తరువాత—బస, భోజన మంటారా ? ఆ వసతులంతా ఉచితంగా వాళ్లే చేస్తారు. అయినా, తిండి వాళ్లు పెట్టినా పెట్టకపోయినా మన కనవ సరం. నే నున్నానుకదా ? అంతే ! ఖర్చుల్ని గురించిన బెంగ మీకు వద్దు." ఇంకేం ? మాకు ఆ చింత కూడ తీరిపోయింది.

మేము రైలెక్కేనాటికి— యోగానందంవద్ద మా సంస్థయొక్క మూలధనం— ప్రవేశ రుసుము, తపాలా ఖర్చులకు పోను— ఏభై రూపాయలుండాలని అంచనా. యోగానందం తన పరపతిని నుపయో గించి ఎక్కడినుండో రైల్వేపాసు తెచ్చుకున్నాడు. మిగిలిన వారిలో ఎక్కువమంది రైల్వే ఉద్యోగుల

గావ చేశే నూడండి



సంతానం గనుక, వారంతా తమ తండ్రుల నామ ధేయాలు మననం చేసుకుంటూ ధీమాగా కూర్చున్నారు. ఆ ధైర్యంకూడ లేని ఒకరిద్దరు— టిక్కెట్టు ఎగ్జామినరుగారి దర్శనమైనప్పుడల్లా— వంగి వంగి వినయపూర్వక వందనాలాచరించారు. ఇదిచూచి— "టిక్కెట్టులేకుండా రైలుప్రయాణం చేసే వాడికి— నమస్కరించడం చాలా బాగా తెలుసు" అన్నాడు మణి.

అది పూర్తిగా రాత్రి ప్రయాణమేమో— యోగానందం ఒక బెర్తును పూర్తిగా బెడ్డింగుతో ఆక్రమించేశాడు శేషతల్పశాయిలా పవ్వళించేశాడు.

బండి బయలుదేరింది. మా సంభాషణకు అంతులేదు. సంభాషణా వస్తువు— నాటకాల పోటీ. అందరూ నాటకాన్నిగూర్చి వూహాగానాలు చేస్తున్నారు. గాలిమేడలు నిర్మిస్తున్నారు. "మన విజయంపట్ల నాకు కొంత నమ్మకం ఉంది. ఎందుకంటే నేను బయదేరినప్పుడు ముత్తైదువ ఎదురువచ్చింది. ఇప్పుడు నా కుడికన్ను అదురుతోంది" అన్నాడు యోగానందం. ఆ సమయంలో నాకు ఎడమకన్ను అదిరింది. "ఒరే! నేను బయలుదేరేటప్పుడు కట్టెల మోపు, కొత్త కుండలు ఎదురయ్యాయి" అంటూ చిట్టి నాచెవిలో గుసగుస లాడాడు.

ప్రయాణం చాలా సుఖవంతంగా ఉంది. ఎందుకంటే— ఆలోచనలన్నీ మధురమైనది. మాటలన్నీ మధురమైనవి. నడుమ నడుమ నారాయణ పాడుతూన్న పాటలన్నీ మధురమైనవి.

ఏదో స్టేషనులో టి. టి. ఇ. మా పెట్టెలోకి జొరబడేసరికి నా గుండెలు జల్లుమన్నాయి. తక్కిన వారంతా నిర్వికారంగా ఉన్నారు. టి.టి.ఇ. సమీపిస్తున్నాడు. దగ్గరికి వచ్చేశాడు. నేను యోగానందంవంక చూశాను. ఆశ్చర్యం! టి.టి.ఇ. నన్ను దాటిపోయాడు. ప్రక్కనున్న మణిని చూసి చిరునవ్వు నవ్వాడు. ఇంకా ముందుకు కదిలాడు. చిట్టి, నారాయణ, శంకరం, రాజు,— వీరిలో ఎవరినీ టిక్కెట్టు అడుగలేదు. యోగానందంగారివైపు చేయిచాచి "టికెట్ ప్లీజ్!" అన్నాడు.

"కూర్చుండి లేవలేడుగానీ, ఎగిసి తాటికాయను తంతానన్నాట్ట! పాసే లేకపోయినట్టయితే— యోగానందాన్ని మనమే రక్షించవలసివలసి వచ్చేది." అన్నాడు మణి— నాచెవిలో.

చేరవలసిన స్టేషను చేరేసరికి— ఉదయం ఏడున్నర గంటలైంది. అందరూ క్రిందికి దిగి, సామానులన్నీ దించుకున్నాము. "కూలీని పిలుద్దామా?.... మన సామానులు మనమే తీసుకెళ్ళి పోదామా?....." అన్నాడు యోగానందం.

"ఎందుకు సార్? దీనికి వేరే కూలీ కావాలా? తలొక సామాను పట్టుకోండ్రా!" అన్నాడు—సహాయ కార్యదర్శి ననుకునే శంకరం. ప్రత్యేకంగా వారివారి చేతి సంచులేగాక, ప్రదర్శనార్థం తరలించుకు రాబడిన సామానులు ఇవి : ఒక చింకి చాప, చివికి పోయిన పరుపు, ఒక పాత కడవ, వోడుబారిపోయిన మూకుడు, రెండు విరిగిపోయిన గ్లాసులు, ఒక అరిగిపోయిన చీపురు, మాసిపోయిన జీర్ణ వస్త్రాలు ఓ గంపెడు. ఒక పాత గొడుగు, ఒక పూత కర్ర, పనికి రాని చెప్పులు రెండు జతలు వగైరాలు. ఎవరికి అందిన సామాను వారు తీసుకుని, యోగానందం

# అర్జున విషాదయోగం

42వ పేజీ తరువాయి

గారు దారి చూపుతుండగా ప్రదర్శనశాల వద్దకు చేరుకున్నాము.

ప్రదర్శక సంస్థలకోసం ఏర్పాటుచేయబడిన బసలో మాకొక గది ఇచ్చారు. మా సామానులు, నాటకోపకరణాలు అన్నీ అందులో చేరవేసి, స్నానాలు చేసి, ఉతికినబట్టలు వేసుకున్నాము. "టిఫిన్ చేద్దాం, పదండిరా!" అన్నాడు యోగానందం.

నడిచి నడిచీ— దిగంతంలో ఉన్నదా అనిపింపజేసే ఆ హొటలు చేరుకున్నాము. నిర్వాహకులిచ్చిన టికెట్లలోని హద్దువరకు ఉపాహారం తీసుకుని, బయటకు వచ్చాము. "ఒరే! ఇక మీరు నేరుగా బసకు వెళ్లిపొండి. నేను వెళ్లి ఎవరైనా వయోలినిస్టు, తబలిస్టు ఉన్నారా తెలుసుకుని వస్తాను" అంటూ యోగానందం మమ్మల్ని సాగనంపి, తానెటో వెళ్లిపోయాడు. మేము గది చేరుకున్న తర్వాత తెలిసింది మణి మాతో లేడని.

చాలా సేపటికి — యోగానందం, మణి ఇరువురూ వచ్చారు. "మన అదృష్టం బాగుందిరోయ్! వయోలినిస్టు, తబలిస్టు దొరికారు. అబ్బో సన్నపాటి వాళ్లనుకున్నారా, ఏమిటి ? ....... సాయంత్రం చూస్తారుగా వాళ్ల ప్రావీణ్యం ! ..... ఏమంటావ్ ! ? " అని అంటున్న యోగానందం చెలియలి కట్టను దాటి వస్తున్న ఉత్సాహార్ణవలా వున్నాడు.


ఆ అర్ణవాన్ని మరింత ఉసిగొలిపే పెనుతుఫానులా " ఔనౌను ! ఆ ఇచ్చే నూటపదార్లు ఆకులు, వక్కలు, పూలు, పళ్లలో వుంచి మరీ ఇచ్చుకోవాలి మనకు ! " అన్నాడు మణి.

యోగానందం మరికొన్ని విషయాలు చెప్పాడు. వారం రోజుల నుండి ప్రదర్శింపబడుతూన్న అన్ని నాటికలను గురించి అతడు వాకబు చేశాడట ! ఏ ఒకటి రెండు నాటికలు తప్ప మిగిలినవన్నీ నిస్సారంగా వున్నాయట !...... ఒకానొక నాటికలో ఒక పాత్రధారునికి మీసం వూడి పడిపోయిందట ! ఒక నాటికలో ప్రాంప్టింగు స్పష్టంగా వినిపించిందట ! మరొక ప్రదర్శనలో మైకు చెడిపోయిందట ! మరొకటి రెండు రంగాల నాటికట ! ఆ నాటిక ఒక రంగం పూర్తయిన పిదప అందులోని స్త్రీ పాత్రధారిణి ఏ కారణం చేతనో అలిగిందట ! ఆమె అలక దీర్చి, మళ్లీ తెర తొలగే సరికి గంట పట్టిందట ! " ఇదంతా మన అదృష్టం ! ", అన్నాడు యోగానందం.

మధ్యాహ్నం భోజనం చేసి వచ్చాము. మారుమూలల నుండి వచ్చిన అపరిచిత నటులతో నిండి వున్నది బస. అవతలి గదిలో ఒకడు పగలబడి నవ్వుతున్నాడు. మరొకడు జోకులు విసురుతున్నాడు. ఇంకొకడు పాటలు, పద్యాలు పాడుతున్నాడు. ఒక నటీమణి చాపమీద ఒయ్యారంగా వాలి ఏదో నవల చదువుకుంటూంటే — ఒక రాగమయుడు ఆ అమ్మాయితో నగుమోముతో, సున్నితముగా మాట్లాడుతూ — మధ్య మధ్య ఈల పాటలు పాడుతున్నాడు.

" ఈ వాతావరణానికి గల పేరేమిటో తెలుసునట్రా అర్జునరావ్ ? తెలియకుంటే తెలుసుకో ! ఇది కళా జగత్తు ! " అన్నాడు మణి. నిజానికి — ఇది యోగానందం చెప్పవలసిన మాట ! ఏ అనుభవమూ లేని ఈ అర్భకుడు మణి ఎట్లా చెప్పగలిగాడు ? వీణ్ణి మణి అనటం కంటే గని అనడం సబబు.

" రాత్రికి నిద్ర వుండదు. కొంతసేపు నిద్రపొండిరా ! " అన్నాడు యోగానందం. అతని ఆజ్ఞను శిరసావహించాము. సాయంకాలం నాలుగు గంటలకు వయోలినిస్టు, తబలిస్టు వచ్చారు. తలుపులు



## రాజా స్నో

మీకు, మీ కుటుంబానికంతకు, ఏ ఋతువులో,
ఏ వాతావరణములోనైనా ఆదర్శమైన
సౌందర్య సాధనం – రాజా స్నో.

తేలికగా బట్టలు ఉదుకుటకు: రాజా బార్ సోప్
దివ్యమైన స్నానమునకు: రాజా కస్తూరి సోప్
పెద్ద షాపులన్నింటిలో దొరుకును.

మణ్యం & కంపెనీ, బెంగుళూరు




## పసి బిడ్డలకు పరమమిత్రము
## I.T.L. గ్రైప్ సిరప్

మీ బిడ్డ ఏడిస్తే కంగారు పడకండి. అది వాని చిన్నారి కడుపులో కలిగిన బాధచే కావచ్చు. ఐ.టి.ఎల్. గ్రైప్ సిరప్ ఆ బాధ నిట్టె తొలగిస్తుంది. తెలిసిన తల్లులు ఎప్పుడూ ఒక ఐ.టి.ఎల్. గ్రైప్ సిరప్ సీసాను ఇంటిలో ఉంచుకుంటారు. పిల్లల జీర్ణాశయ బాధలకిది పెట్టింది పేరు.

తయారుచేయువారు :
ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లేబరేటరీ లిమిటెడ్, బెంగళూరు-3

TRADE MARK




EP-ITL 2

* మద్రాస్ సేల్సు డిపో: 35/37, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.
* బెంగుళూరు సేల్సు డిపో: 71/4, ఆర్కాట్ శ్రీనివాసాచారి వీధి
* ఆంధ్రప్రదేశ్ అమ్మకపు ఏజెంట్లు: మెసర్స్. వెంటిలాక్స్, సికిందరాబాద్
* హుబ్లి, కర్నాటక్‌నకు అమ్మకపు ఏజెంట్లు: మెసర్స్. కర్ణాటక్ & దక్కన్ ఏజెన్సీస్, హుబ్లి.


# అర్జున విషాదయోగం

గడియపెట్టి, పాటలు, వాద్యాలతో సహా ఒకసారి రిహార్సల్సు చేశాము. వాద్య ప్రభావ వల్ల చిట్టి తన పాత్రలో లీనమై పోయి గదినంతా కన్నీటితో నింపి వేశాడు.

ఆ రాత్రే మా నాటక ప్రదర్శనం. యోగానందం వద్ద మేకప్ సరంజామా వుంది. స్వయంగా రంగులు కలపడం అతనికి తెలుసు. మా ఊరి చుట్టుపట్ల పల్లెలలో ఎక్కడైనా నాటకాలు జరిగితే — యోగానందం గారి చేతిలో పదిరూపాయలుంచి, రంగులు వేయడానికి పిలిచేవారు. అతడు మాలో ఎవరో ఒకర్ని వెంట తీసుకు పోయేవాడు. రంగులు అద్దడంలో కన్ను, ముక్కు, పెదవులు తీర్చి దిద్దడంలో మాకూ కొంత నైపుణ్యం అలవడింది. గ్రీన్ రూమ్‌లో కూర్చుని అందరమూ మేకప్ చేసుకుంటున్నాము. రాజు, శంకరం ఇద్దరూ మాత్రం లేరు. వారు ఏమయ్యారో, ఎక్కడికి వెళ్లారో నాకు తెలియలేదు. నాటకం ప్రారంభించటానికి ఇక వున్న వ్యవధి ఒక గంటే. ఈ గంట లోపల వారురాకపోతే నాటకం బూటకమే! ......... యోగానందం కించిన్మాత్రమైనా చలించకుండా చిరునవ్వు నవ్వుతూ — కుతూహలాగ్నిలో ఆజ్యం పోస్తున్నాడు. "వస్తారు! ..... వస్తారు! .... రాక ఎక్కడికి పోతారు? ........"

అందరి కంటే ముఖ్యంగా, ప్రత్యేక శ్రద్ధతో వేషం వేసుకోవలసినవారు ఆయిద్దరే. ఎందుకంటే — రాజు రత్తయ్యసెట్టి పాత్రధారి., శంకరం పేరయ్యశాస్త్రి పాత్రధారి. రాజు రత్తయ్యసెట్టి లాగే వుండాలి; శంకరం పేరయ్యశాస్త్రిలాగే వుండాలి.

కొన్ని నిముషాల తర్వాత — మేము ఎదురు చూస్తున్న ఆ ఇద్దరూ రానే వచ్చారు. ఇరువురి తలల మీద ఆచ్ఛాదనగా తువ్వాళ్ళున్నాయి. వారు ఆ తువాళ్లను తొలగించిన తక్షణం నాలో కలిగిన అనుభూతికే ఆశ్చర్యం అని పేరు. మాముందు రత్తయ్యసెట్టి, పేరయ్యసెట్టి ఇద్దరూ నవ్వుగా మారబోతున్న చిరునవ్వులతో నిలబడి ఉన్నారు. పిల్లిద్దరూ మంగలి వద్దకు వెళ్లి వచ్చారన్నమాట!

ప్రదర్శనం ముగిసింది. ఆ రాత్రికి రాత్రే రాజు, శంకరం తమ శిరోజావశేషాల్ని పూర్తిగా తీయించుకునేశారు. భోజనాలు చేసి — ప్రదర్శన పైన వుండిన ఆలోచనలు బహుమతి పైకి ముసురుకోగా, ఆ రాత్రి హాయిగా పడుకుని నిద్రకుపక్రమించాము. ఆ పట్టణంలో — ఇంతవరకు పేర్కొన్న మా అనుభవం ఒక ఘట్టం. తెల్లవారగానే రెండవ ఘట్టం ప్రారంభం కాగలదని ఆరాత్రి మేము కలగన లేదు.

పగలు అంతరించింది. భానూదయంతోబాటు రాత్రి ప్రారంభమైంది.

ఇంకా నిద్రలేవని మమ్మల్ని యోగానందం పిడుగుల వానలా మేల్కొలిపేశాడు. "ఒరే! లేవండ్రా! ...... ఇప్పుడు రైలుందట! ..... ఒరే చిట్టీ! ఒరే శంకరం! ఒరే అర్జున్! .... లేవండ్రా! ......" అందరమూ లేచి — కార్టూన్ చిత్రంలో బొమ్మల్లా ముఖాలు కడుక్కున్నాము.

తలా కొన్ని సామానులు చేత బట్టుకుని, యోగా నందం ముందర పరుగులు తీస్తుండగా అతనిని అనుసరించాము.

"ఇప్పుడు రైలుందమ్మా! వెళ్లే వాళ్లంతా వెళ్లండి! మనకెంకేం ఏముందిక్కడ? ...... నేను మాత్రం ఈ లోజుండి, ఏ సంగతి తెలుసుకుని రేపు ఉదయం వచ్చేస్తాను!" అన్నాడు యోగానందం దారిలో. మా గుండెల్లో రైళ్లు పరుగులు తీశాయి. ఇలా హఠాత్తుగా మేము దిక్కులేని పక్షులు కావలసి వస్తుందని అనుకోలేదు. యోగానందం వలన ఫలితం ఏమీ వుండక పోయినా — అతడు లేకుండా ప్రయాణం చేయడానికి మాత్రం మాకు ధైర్యం చాలలేదు. పోనీ, అతడితో బాటు వుండి పోదామంటే — అతడు సాగనంపుతున్నాడాయే! ఆరోజు వుండి పోదామనే కోరిక అందరికీ బలీయంగా వుంది. కారణం — నాటి రాత్రికి బహుమతి ప్రదానోత్సవం వుంది. గుండెకాయల్లేని మర బొమ్మల్లా స్టేషను సమీపించాము. "పరిగెత్తండి! పరుగెత్తండి!" అన్నాడు యోగానందం. ఇంకెక్కడి పరుగెత్తడం? ...... వేటకుక్క తరుముతుండగా ఉరకలు వేసే కుందేలులా పరుగిడుతోంది రైలు.

యోగానందం ముఖం నిరాశతో — కోసి పారవేసిన తోటకూరలా వాడి పోయింది. విచారిస్తే — మధ్యాహ్నం ఒక రైలు, సాయంకాలం ఒక రైలు వుందన్నారు. పార్సెలు ఆఫీసు గుమాస్తా యోగా నందానికి పరిచితుడట. సామానులన్నీ పార్సెలు రూములో ఒక మూల పడవేశాము. "అన్నీ భద్రంగా వుంటాయిలే" అని హామీ ఇచ్చాడు. గుమాస్తా.

"నేనలావూళ్లోకి వెళ్లి ఇప్పుడే వస్తాను. మీరూ టిఫిన్ చేసేట్టయితే చేసి వచ్చి ఇక్కడే ఉండండి. మధ్యాహ్నం రైలుకు వెళ్లి పోవచ్చు!" అంటూ యోగానందం వూళ్లోకి దారి తీశాడు.

"మనల్ని భరించే బాధ్యత పోటీ నిర్వాహకులకు ఇక లేదు. నిన్నటితోనే తీరి పోయింది" అన్నాడు మణి.

"హతోస్మి! అయితే ఇప్పుడెలా?"

"యోగానందంగారు లేరూ?" అన్నాడు చిట్టి.

"లేకేమిరా? వున్నారు! నువ్వూ వున్నావు, నేనూ వున్నాను. అందరమూ వున్నా — ఏకత్వంలో భిన్నత్వం! ఎవరికి వారే, యమునా తీరే!" అన్నాడు మణి.

సామానుల వైపు పరిశీలనగా చూస్తున్న రాజు "ఇందులో — యోగానందానివి పెట్టె, బెడ్డింగు లేవే?" అన్నాడు.

"చెప్పానుగా — ఎవరికి వారే, యమునా తీరే అని?" అన్నాడు మణి.

కొంత తడవు వేచి చూచాము. యోగానందం రాలేదు. కర్తవ్యం తోచలేదు. కడుపులో ఖాండవ దహనం జరుగుతున్నది. ఆరుగురమూ దగ్గరలో వున్న హోటలుకు వెళ్లి ఉపాహారం పుచ్చుకున్నాము. ఇంటి నర్ద నుండి బయలుదేరేప్పుడు నా జేబులో వున్నవి రెండు రూపాయలు మాత్రమే. యోగా నందం మాటలలోని విశ్వాసంతో అప్పట్లో అసహా యత స్ఫురించలేదు. గత దినపు గుబాలా ఖర్చులు, ఇప్పటి టిఫిను బిల్లు పోనూ ఇక నావద్ద ఏ పది పైసలో మిగిలాయి. దాదాపు మా అందరి పరిస్థితి ఇంతే.

మళ్లీ స్టేషనుకు వచ్చాము. యోగానందం మరలి వచ్చిన వాసనలైనా లేవు. కర్తవ్యతా విమూఢుల మైన మేము — దారి తప్పి, కానన మధ్యంలో చిక్కుపడిన బాటసారులకు మల్లే పట్టణమంతా విహరించాము. యోగానందం గారి జాడలేదు. అతడి మీద మాకు ఎనలేని కోపం వచ్చింది. "నేనున్నా" నని అభయ మిచ్చి, తాను ఉండక పోయాడు.

ఒక వీధి మలుపు తిరిగే సరికి మణి మాలో నుండి మాయమై పోయాడు. మాయమైన వాడు యోగానందంతోబాటు సాయంకాలం నాలుగు గంటలకు ప్రదర్శనశాల వద్ద కనిపించాడు. మమ్మల్ని చూచిన యోగానందం చాలా ఆదర్శాన్ని ఒలక బోశాడు. "రండర్రా రండి! అందరం ఒకేసారి వెళ్దాంలే! ....... ఏం చేయమంటార్రా? .... చేతిలో చిల్లిగవ్వలేదు. ఉదయం నుంచీ గొంతులో పచ్చి మంచినీళ్ళయినా పోసుకోలేదు. నేను ఇబ్బంది పడినా — మీరు ఇబ్బంది పడకూడదనే తలంపుతోనే ఉదయం వెళ్లి పొమ్మన్నాను. సరెలే — వుండండి. ఎవరైనా తెలిసినవాడు కనిపిస్తే నాలుగో, అయిదో అడిగి తీసుకుందాము." అంటూ చేతిలోని గోల్డ్ ఫ్లేక్ సిగరెట్టు ప్యాకెట్టు మీది కాగితాన్ని ఒలిచి, ఒక సిగరెట్టు లాగి నోట్లో వుంచుకున్నాడు.

ఆ పట్టణంలో పనిచేస్తున్న మా వూరివా డొకడు నా దృష్టిలో పడ్డాడు. అతనితో ఉన్న మైత్రిని పురస్కరించుకొని ఒక రూపాయి అడి గాను. అతని వద్ద నున్న అర్ధరూపాయి తీసి ఇచ్చాడు. ఉదయం నుండీ నాలో, తహతహను రేకెత్తిస్తున్న వస్తువు ఒకటుంది. అది — వారపత్రిక. అర్ధ రూపాయి చేతికందిన ఐదు నిమిషాల్లో నా చేతిని వారపత్రిక అలంకరించేసింది. చదువుతూ ప్రదర్శన శాల ముందరి చెట్ల నీడలలో కూర్చున్నాను. మణి—దగ్గరికి వచ్చాడు. "ఉదయం నుంచీ కని పించలేదేమిట్రా?"— అని అడిగాను.

"ఏం చేయమంటావురా? కూటికోసం ఏదో ఒక వేషం వేయాలి. అనుగ్రహం అనేటువంటి నారికేళ సలిలం ప్రతిమనిషిలోను లభిస్తుంది. నీవు ఆ సలిలాన్ని గ్రోల దలిచావా?... నీవు చెట్టు గలవాడివైతే కాయ కోయమని సేద్యగాణ్ణి పురమాయించు! నీకు చెట్టులేదు, డబ్బిచ్చి కాయ కొనుక్కో! డబ్బు కూడా లేదు, నీ నాలిక ఎండి పోతోంది, యాచించు! యాచించలేవు, ప్రాణం పోతున్నది, దొంగతనం చెయ్! దారి ఏదైనా— నీకు కావలసింది ఫలితం!... అందుచేత — సుర క్షితంగా మనవూరు చేరుకునేంతవరకు నేను యోగానందంగారి నమ్మిన బంటును! వారి పాద ధూళిని! వారి కోసం ప్రాణాల్ని సైతం పూజా పుష్పంగా సమర్పించుకోగల భక్త శిఖామణిని! వారి ఆత్మశాంతికోసం— ఉత్తమ నటుడికి రానున్న బహుమతికి యోగానందమే పాత్రుడనగలను. ఉత్తమ ప్రదర్శన మనదే అనగలను. "సినిమాల్లో మీరెందుకు ప్రవేశించకూడదు?" అని - అతనిని నిలదీసి అడగ్గలను. ఆయన కిష్టమైతే—టంగు టూరి మిరియాలు తాటికాయలంతేసి అని కూడ అనగలను. ఇదేమీ కష్టమైన పనికాదు. అయినా —ప్రతిఫలం స్వల్పమైనది మాత్రం కాదు. మధ్యాహ్న భోజనమే గాక, ఈ నాడు పూర్తిగా ఎన్ని సార్లు టిఫిన్లు, ఎన్నికాఫీలు, ఎన్నికూల్ డ్రింకులూ చవిచూశానో తెలుసా?... ఇక కాస్సేపాగి, యోగా నందంగారి చేతిమీదుగానే సోడా కూడా త్రాగాలి బాబూ!"

---

ఒకడు : ఏమండి! అర్జంటుగా బస్సుమీద వెళ్లాలి. రెండణా లుంటే ఇప్పించరూ?

ధనికుడు : అరెరె! చిల్లర లేదే! రెండు రూపాయిల నోటు వుంది. ఎలాగ?

ఒకడు : పోనీండి. ఆ నోటు యిలా యివ్వండి. నేను టాక్సీలో పోతాను.

నరసింహ భగవాన్ (అనంతపురం)


---

"ఒరే మణీ! నువ్వు ఏ రంగంలోనైనా రాణించ గలవురా తండ్రీ! నేనే గనుక పార్లమెంటు మెంబరు నైతే— నిరుద్యోగ సమస్యా నిర్మూలనార్థం దేశ వ్యాప్తంగా — కొన్ని పాఠశాలలు నెలకొల్పి, నీబోటి వారిని అధ్యాపకులుగా నియమించవలసిందిగా ప్రతి పాదన చేద్దును."

రాజు మాత్రం వాడివైపు కొరకొరా చూశాడు. "ఒరేయ్! నువ్వు మిత్ర ద్రోహివిరా! మేము ఇంత మంది అన్నమో రామచంద్రా అని అల్లాడు తుంటే— నువ్వు మాత్రం దొరవారింటి జాగిలంలా మువ్వుపాటలా మెక్కికూర్చుంటావా?"

ఇంతలో శంకరం మమ్ముదాపి, ఇట్లన్నాడు— "ఒరే అర్జునరావ్! కడుపు కూటికి ఏడిస్తే, కొప్పు పూలకు ఏడ్చిందట! ఈ పత్రికతో నీ ఆకలి తీరి ఉంటే చెప్పరాబాబూ— నీ పేరు జెప్పుకుని అం దరూ తలా ఒక పత్రిక కొనుక్కుంటాము. యోగా నందం అప్పుడే నీ మీద బహిష్కారోద్యమం ప్రార భించేశాడు. 'చూడవోయ్ శంకరం— ఆ అర్జున రావుగాడి పొగరు బోతుతనం! నేను తెల్లవారి నుండి ఆకలితో నకనకలాడి పోతుంటే— వాడు కడుపు పగిలేలా తిన్నాడు గాబోలు— నా ముందరే పత్రిక కొని చదువుతున్నాడు. ఇదిగోనండీ ఈ పావ లాకు అరటిపండ్లు కొనుక్కుతిని, మంచి నీళ్లు త్రాగండి— అని ఆ పావలా నాకివ్వరాదూ? పోనీ, నీకివ్వరాదూ? ఏం మనుషులో, ఏం బుద్ధులో!" అని విలవిలా తన్నుకుంటున్నాడు. నే నడుగ తున్నాను— ఎందుకు కొన్నావ్ ఆ పత్రిక?"

నేను ముద్దాయినై పోయాను. "ఒరేయ్! పత్రిక కొనడం తప్పు—ఒప్పుకుంటాను. నిరాహా రంగానైనా ఉండగలిగాను గాని, నిష్ప్రాతికంగా మాత్రం ఉండలేక పోయాను. ఈనా బలహీనతకు నన్ను క్షమించ గోరుతున్నాను. రాగల దినములలో మళ్లీ మనకిట్టి దుర్దశ సంప్రాప్తమైతే— తాంబూ




తొమ్మిది పర్సెంటు కమీషను ఇస్తామన్నా పత్రిక కొనబోనని ప్రమాణం చేస్తున్నాను'' అని సంజాయిషీ చెప్పుకున్నాను.

ప్రొద్దు పూర్తిగా వాలిపోయింది. చీకట్లు ముసురుకున్నాయి. వీధి దీపాలన్నీ గుప్పున వెలిగాయి. ప్రదర్శన శాల ఆవరణమంతా నటీనటుల తోను, ప్రేక్షకులతోను నిండిపోయింది. యోగానందం గారి ఉపాంగాల్లా మేము ఆరుగురూమూ అతని దరిదాపుల్లోనే కూర్చున్నాము.

ప్రాణిని అన్నం కోసం తపింపజేసేది— ఆకలి. ఆ ఆకలి గుండంలో పడి అల్లాడుతుండగా— అది చాలదన్నట్లు చిట్టి మాటి మాటికీ ''అయితే—బెస్ట్ ఏక్టర్ మనమేనంటావు ?'' అంటూ పేరుపేరునా ప్రతి ఒక్కణ్ణీ బాధిస్తున్నాడు. ''ఒరే చిట్టీ ! నేను అబద్ధమాడడమే నీకు ఇష్టమైతే— అందుకు నా అభ్యంతర మేమీ లేదు. తప్పకుండా నువ్వే బెస్ట్ ఏక్టరువి !'' అన్నాడు నారాయణ విసుగ్గా.

వేదిక సర్వాంగ సుందరంగా అలంకరింపబడింది. మేజాలు, వాటిమీద పరచబడిన రంగు రంగుల బట్టలు, ఆ బట్టల పైన వరుసగా కళ్ళు జిగేల్ మనిపిస్తూ షీల్డ్లు, వెండికప్పులూ ఉంచబడ్డాయి. వార్షిక నివేదిక చదవడం, ఉపన్యాసాలూ ముగిశాయి. ఇక బహుమతుల ప్రకటన. మా చెవులూ చూపులూ వేదిక మీదనే కేంద్రీకరింప బడ్డాయి. గుండెలు కొట్టుకున్నాయి. పరుగు పందెంలో— సంకేతంతో బాణంగా ముందుకు ఉరకడానికి సిద్ధంగా ఉన్న పందెగాడులా ఉన్నాడు యోగానందం.

రామాయణంలో— సీతాన్వేషణార్థం బయలుదేరిన హనుమంతుడు లంక నుండి మరలివస్తున్నాడట. వస్తూ ఉన్న హనుమంతుణ్ణి చూచి అతడు ఏట్టి వార్త తెస్తున్నాడోనని రాములవారు ఆత్రత చెందుతున్నాడట. శ్రీ రామచంద్రుని ఆత్రుత కనిపెట్టిన హనుమంతుడు 'సీతను చూచాను' అనడానికి మారుగా క్రియా ధ్వనిని ముందుంచి ''దృష్టా సీతేతి'' అన్నాడట.

పోటీ ఫలితాలను ప్రకటించే వాణ్ణి నేనే అయితే, బహుమతి కళోద్ధారక నాట్యమండలికే అయితే— యోగానందం గారి గ్రాహ్య సౌలభ్యం కోసం ''కళోద్ధారక నాట్యమండలి ! ప్రథమ బహుమతి !'' అని ప్రకటించేవాణ్ణి. కాని, నటీనటుల తహతహ— వేదిక మీద నిలబడ్డ వాడికేం తెలుసు ? వాడు ప్రకటించిన తీరేవేరు.

''ఉత్తమ ప్రదర్శనకు ప్రథమ బహుమతి....''

ఆ తరువాతి మాటలు విని మేము హతాశులమై పోయాము. యోగానందం జూదంలో ఓడిపోయిన ధర్మరాజులా తల పట్టుకున్నాడు. పంచతంత్రంలో

# అర్జున విషాదయోగం

—పావురాలన్నీ కలిసి వలను తన్నుకు పోయినట్లు, మరేదో నాటక బృందం నూటపదార్లూ తన్నుకు పోయింది.

అయినా— ఆరోహణావరోహణాలు మానవ జీవితంలో సహజాలేనని మరుక్షణమే ఋజువు పరచేసింది. ద్వితీయ బహుమతి అర్ధనూట పదార్లు కళోద్ధారక నాట్యమండలికే ! ఆకలి ! కాచుకోనుమిక ! మరొక అరగంటలో కూకటి వేళ్ళతో సహా నిన్ను పెకలించి పారవేయగలము. యోగానందం తడబడుతూన్న అడుగులతో వేదిక వద్దకు దూసుకు పోయాడు.

కెమేరా మెరపులో— అర్ధనూట పదార్లు గల తిత్తిని, రోలింగు కప్పును అందుకుని వేదిక దిగిన యోగానందాన్ని చప్పట్లతో, కేరింతలతో చుట్టుముట్టేశాము. ప్రవాహ జలంలో జారిపడిన మనిషికి చక్రవ్యూహంతో మీదిమీదికి వస్తూన్న సొరచేపల దండును చూస్తే ఎట్లా ఉంటుంది ? తత్సమమైన మానసిక స్థితికి లోనైన యోగానందం మమ్మల్ని అసహ్యంతో విదలించి పారేశాడు. ''ఏమిరా ? ఏమిరా ? ఏమైంది ? ఇదేమన్నా లాటరీనా ? లక్షలేమైనా వచ్చేశాయా ? ఎందుకలా కొంగు బట్టుకుని వేళ్ళాడతారు ?. . . .'' అతని మాటలు మాయల మరాఠీ మంత్ర దండంలా మా పైన పనిచేశాయి. మేము ఖిన్నులమై పోయి, శిలా ప్రతిమల్లా నిలబడి పోయాము.

రోలింగు కప్పుకు సంబంధించిన సెక్యూరిటీ బాండు ఏదో వ్రాసి ఇవ్వడానికి లోపలికి వెళ్ళిన యోగానందం గంటల తరబడి బయటకు రానే లేదు. ఇకరాడు— అని తెలుసుకునే సరికి— మంగళం కూడా అయిపోయి, ప్రదర్శన శాల పరిసర ప్రదేశమంతా నిర్జనమై పోయింది. యోగానందం ఎక్కడా లేడు. మరి ఎప్పుడో అదృశ్యమై పోయి, తానెక్కడున్నాడో చెప్పకనే చెబుతున్నాడు.


రాత్రి పది గంటలు కావస్తున్నది. ఆశావహమైన ప్రతి చోటా వెతికాము. వలసిన వారిజాడ కానరాలేదు. రైలింజను బాయిలర్లకు మల్లే కడుపులు భుగభుగ మండుతున్నాయి. ''వెధవలు ! పక్షపాతం చూపారు కదూ ? పోనీలే ! బెస్ట్ ఏక్టర్ ప్రైజు మనకు రావాలని లేదంటే !'' అంటూన్నాడు చిట్టి. అప్పుడు నాకు అనిపించింది— ''ఈ చిట్టిగాడికి బెస్ట్ ఏక్టర్ ప్రైజు కాస్తాయిప్పించి, వారం రోజులు అన్నం పెట్టకుండా గదిలో పెట్టి తాళం వేయించాలి''— అని.

పట్టణంలో ఏ ఒకటి రెండు హోటళ్ళో మినహాయిస్తే— అన్నీ మూసివేయబడి ఉన్నాయి. ఏదో ఒక హోటలు తెరచి ఉన్నా; అందులో ''భోజనం తయారు''గా ఉన్నా— మా సమస్య తీరేది కాదు. మనిషికి ముప్పావలా లేకుంటే భోజనం దొరకదు. మా అయిదుగురి వద్దనున్న చిల్లర డబ్బంతా, దుమ్ముతో సహా ప్రోగుచేశాము. లెక్క బెట్టితే ఆ మొత్తం నూట యాభై అయిదు నయాపైసలున్నాయి. సరాసరిని ఒక్కొక్కడికి ముప్పై ఒక్క నయాపైసలన్నమాట ! కనుక మా పరిస్థితికి తగిన భోజనానశాలనే మేము వెతుక్కోవాలి. ఇసుక దిబ్బలో జారి పడిపోయిన పంచదార ముక్కను గాలించడంలా పరిణమించిన ఈ మహాప్రయత్నంలో మేమందరం విసిగి వేసారి పోయాము. అది కాశీ పట్టణం ! మేము అన్నార్తులమైన కృష్ణ ద్వైపాయనాదులం !. . . . చిట్ట చివర— ఒక మారుమూలలో చిన్న భోజనశాల ఒకటి మా పాలిటి అన్నపూర్ణలా సాక్షాత్కరించింది. అపరిశుభ్రతకు, అస్తవ్యస్తతకు ఆలవాలంగా ఉన్న ఆ భోజన శాలను చూచి మా ఆశలు చిగురించాయి.


''భోజనం ఉందా ?''


''ఉంది.''

నూట యాభై యైదు నయాపైసలు హోటలు యజమాని చేతిలో ఉంచి— ''మా అయిదు మందికి అన్నం కావాలి'' అన్నాను సిగ్గును చంపుకుంటూ. ఒక్క నిమిషకాలం మమ్మల్ని తేరిపారజూచి ''కూర్చోండి'' అన్నాడు అతడు. సంతోషానికి పరాకాష్ఠను మాకు చవిజూపిన శుభ సమయమది. బల్లల ముందు కూర్చున్నాము. సర్వరు విస్తళ్ళుపరిచాడు. అన్నం వడ్డించాడు. తొలిసారి అన్నమూ మలిసారి అన్నమూ అదేనని మాకు తెలుసు.




ఆ అధిక
తెలుపును
చూడండి!
మెక్లీన్స్
వల్లనే





ఇట్లు శోధించి చూడండి

1. మీనాలుకకొనతో మీ పళ్లమీదతడమండి, జిగటగా అంటుచున్న పొర తగులుచున్నదా?
2. ఇప్పుడు బ్రష్‌తో తోమండి, మీరు చవి చూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి మెక్లీన్స్ పనిచేయుచున్నదనుటకు నిదర్శనం...మీ పళ్లను శుభ్రపరచుచున్నది, కాపాడుచున్నది, తెల్లగాజేయుచున్నది.
3. అధిక శుభ్రతను గమనించండి...అధిక తెలుపును చూడండి! మెక్లీన్స్ వల్లనే.




మెక్లీన్స్ పసుపురంగుగా
వుండే పళ్లను తెల్లగా జేయును.


# అర్జున విషాదయోగం

మా వూళ్లో వో గిరాల అన్నమయ్య అయిదుగురు తినే తినే తిండి తానొక్కడూ తినగలడని అంటారు. అయితే, ఆ మాట ఇక్కడ ఎవరికైనా వర్తించం గలదు.

అందరూ అసంతృప్తితో లేచి చేతులు కడుక్కున్నాము.

ఉదయం ఏడు గంటలకు కాబోలు మావూరు వెళ్లే రైలుంది. అందుచేత —, యోగానందం ఇప్పుడు గాక పోయినా, రైలువేళకైనా స్టేషనుకు రాక పోడు. అయితే — ఇంకా యోగానందం మీద ఆశలు పుంచుకోవడంలో అర్థం లేదు.

స్టేషనుకు బయలుదేరాము. యోగానందాన్ని తలొకరీతిగా ఆడిపోసుకుంటున్నారు మిత్రులు. "ఈ యోగానందాన్ని ఏం చేస్తే నా కసి తీరుతుంది ? ...... అన్న పానీయాలు లేకుండా గొలుసులతో బంధించి వేయాలి. ఆకలి, ఆకలి — అని అల్లాడుతూంటే, చేతి కందనంత దూరంలో పంచ భక్ష్య పరమాన్నాలుంచాలి....." అంటున్నాడు రాజు.

"అయినా, మనల్ని ఇలా మోసగించాల్సిన అవసరం ఆయనకే మొచ్చింది ? వారి వారి ఖర్చులు వారే భరించు కోవాలి — అని ముందే ఎందుకు చెప్పలేక పోయాడు ?" అన్నాడు నారాయణ.

"ఒరే ! ఎవరి భయం వారిది ! ఆయన అలా చెప్పివుంటే — "నా దగ్గిర డబ్బులేదు, నేను రాలేను" అని ఎవరైనా నిలిచి పోవడం ఎందుకు జరగకూడదు ? ఆయనది స్వార్థ దృష్టి ! స్వకార్యాన్ని సాధించదలచుకున్నాడు. 'ఇల్లు కాలి పోతుందిరా జంగమయ్యా' అంటే 'నా జోలి, కొప్పెర నా దగ్గరే వున్నా'యన్నట్టు—మన దుస్థితికి పరితపించ వలసింది మనమే గాని — ఆయన కాదు" అన్నాడు శంకరం.

స్టేషను చేరుకున్నాము. ప్లాటుఫారం ప్రశాంతంగా వుంది. పార్సెలు గది కిటికీలోంచి తొంగి చూచాము. మా సామానులు ఎక్కడివక్కడ పడి వున్నాయి. ఆకలి తర్వాత మరొక భౌతిక బాధ నిద్ర లేమి. ప్రయాణీకుల కోసం నిర్దేశింపబడిన నల్లని బెంచీల పైన శరీరాలు చేర వేశాము.

తెలతెలవారుతూండగా — యోగానందంగారి ఉచ్ఛస్వరం విని గాబోలు నాకు మెలకువ వచ్చింది. అతడు ఎవరితోనో ఇలా అంటున్నాడు — "ఒరే మీకు చెబితే అర్థం కాదు. అంతా — క్రూరతనం ! రాత్రంతా మీ కోసం ఎంత యాతన పడ్డానో మీకేం తెలుసు ? ....... ఏంరా మణి ? .... ఎక్కడికో వెళ్లాను. మళ్లీ వచ్చేవరకు ఒకచోట వేచి వుండలేక పోయారా ? పైగా — నాకేదో అపవాదు — తిండి పెట్టకుండా అందర్నీ మాడ్చేశానని ఛీ ఛీ ఛీ ! ఏమిటో మీ వ్యవహారం నాకు బొత్తిగా నచ్చటం లేదు."

బాగా తెల్లవారి పోయింది. నీరెండ పచ్చగా పరుచుకుంటోంది. కుళాయిలో ముఖాలు కడుక్కున్నాము. "ఒరేయ్ ! అందరూ వెళ్లి, ముందు టిఫిన్ చేసి రండి ! పదండి మరి ! మీరు మళ్లీ వచ్చేవరకు నేనిక్కడే వుంటాను. నువ్వుండరా మణి !" అంటూ యోగానందం నా చేతిలో కొంత డబ్బు వుంచి,

## మంచి పుస్తకాలు

అద్భుత హాస్యకథలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నివందల చిన్నకథలున్నగొప్పపుస్తకం వెల రూ3-50
చేతిపనులు: పరిమళాలు, విలాస వస్తువులు వివిధ మందులు, ఎన్నోరకాలు, సులభంగాచేసే మార్గాలు రూ3-50
జీవిత రహస్యాలు: మీ దాంపత్యసుఖ జీవితానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ3-50
అమ్మక రహస్యాలు: వ్యాపారంద్వారా మంచి లాభాలతో ధనసంపాదనకు అనేక కొత్తదారులు రూ 6-00
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలిసినవి వి.పి పోష్టులో పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర



## డాక్టర్ వృత్తి చేయండి




విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.
ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి:
**Indian Homoeopathic College,**
(APW), JULLUNDUR CITY



పెప్స్ గొంతు, మరియు



గుండె బిళ్లలను మీరు పీల్చి వేయడం మీ దగ్గు త్వరితంగా పోవును
శ్లేష్మను చప్పరించి, నొప్పిని నివారించే శక్తిగల అయపునట్టి అందరి శమనకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబునుగలిగించే క్రిములను చంపును. పెప్స్ తక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.



ఇందులో హానికర ఓపదులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును!
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నది.
టి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY.55.TM

మద్రాస్ స్టేటుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్ మోతీ&కంపెనీ, మద్రాసు-1.


# అర్జున విషాదయోగం

మణితోబాటు తన పెట్టె, బెడ్డింగుల ప్రక్కన కూర్చునేశాడు. అతడు ఉత్సాహవాదుడైతే— మణి ఉత్తముడు. వాడి అదృష్టానికి మాలో అసూయ రేకెత్తక పోలేదు.

"ఒరే! రైల్వే కేంటీనుకు వెడదామా ?" అన్నాడు చిట్టి.

"కాఫీ మాత్రమే త్రాగి రావాలనుకుంటే, రైల్వే కేంటీనుకే వెళ్లవచ్చు. యోగానందంగా ఇచ్చినది రూపాయింబావలానే!" అన్నాను.

"అంతేనా ? ...... తెగించి దానం చేస్తాను, తేరా పిడికెడు. గింజలు అన్నాడు ఒకడు. ఒరే! యోగానందం తెగించి రూపాయింబావలా ఇచ్చేశాడు" అన్నాడు శంకరం.

ఆ నాడు మేమెక్కిన రైలు వూరి పొలిమేరలు దాటుకుంటుంటే— ఆ వూరు మాకు ఏ నాటికీ మరపు రాదేమో ననిపించింది. మా శరీరాలు ఆ పట్టణాన్ని వదిలి పెట్టినా, అక్కడి మా అనుభవాలు మా స్మృతిని వదలి పెట్టవు.

అపరాహ్నమైనా— యోగానందం మమ్మల్ని మార్గమధ్యంలో ఏ స్టేషనులోను దిగనివ్వలేదు. "కూర్చున్న చోటి నుంచి కదలకండిరా!. . . . . స్థలం ఒక్కసారి వదులుకుంటే మళ్ళీ దొరికేది కాదు. స్థలం లేకున్నా పీడబోయింది గానీ— ఏ స్టేషనులోనూ పట్టుమని పదిసెకండ్లయినా ఆగి ఆయాసం తీర్చుకోదు ఈ పాడురైలు. కనుక దిగడమూ వద్దు, ఆ తరువాత పరిగెత్తి రైలుతో పందెం వేయడమూ వద్దు."

అక్కడక్కడ కొన్ని స్టేషన్లలో ఫలహార శాలలు మా దృష్టిలో స్వప్న సీమల్లా కనిపిస్తున్నాయి. తిని రావడానికి కావలసినంత వ్యవధి ఉన్నా— యోగానందం వద్ద ఉన్నది మా వద్ద లేదు. యోగానందంతానుదిగడు. అతడుఇంజను. మేముపెట్టెలు.

ఆకలిగా ఉన్నదని మేమెవరూ చెప్పలేదు. నిద్రపోతున్నట్లు నటిస్తున్నవాణ్ణి మేల్కొల్పడం ఎంత కష్టమో, మా కందరికీ ఆకలిగా ఉన్నదని యోగానందానికి తెలియజెప్పడం కూడఅంతేకష్టం!

రైలు ఏదో స్టేషనులో ఆగింది. ఒక కుర్రవాడు అరటిపండ్లు అమ్ముతున్నాడు. మండు వేసవి కాలపు మిట్ట మధ్యాహ్నం. భోజరాజు తన పరివారం బాటు ఎక్కడికో పోతున్నాడు. బడలిపోయిన అతని గుర్రాలు మందగమనంతో నడుస్తున్నాయి. దారి ప్రక్కన జొన్న చేను. చేని నడుమ మంచెపై కూర్చున్న పల్లెవాడు భోజరాజును చూచి, "అయ్యా అలసి పోయినట్లున్నారు పాపం ! రండి ! కొంత సేపు సేదదీర్చుకొని పొండి. మీ గుర్రాలను ఈ చేనిలో వదలండి. వాటిని కడుపునిండా మేయనీయండి!" అన్నాడు సాదరంగా. అతడి ఆదరణకు సంతసించిన రాజు తన గుర్రాలను చేనిలో మేతకు వదిలాడు. కొంతసేపటికి తర్వాత ఎందుకో మంచె దిగిన పల్లెవాడు గుండెలు బాదుకుంటూ— "అయ్యో ! అయ్యో ! నా పంటంతా నాశనమై పోయింది. ఇంత అక్రమానికి పాల్పడడం మీకు తగదు. మీ గుర్రాలను మేపుకోడానికేనా ఈ పైరు వేసింది ? వెళ్ళండి ! వెళ్ళండి !" అంటూ కేకలు వేశాడు. మళ్ళీ మంచెపైకెళ్ళి, వెళ్ళిపోతున్న భోజరాజును సాదరంగా వెనక్కు పిలిచాడు. అతడి విచిత్ర ప్రవర్తనకు అబ్బుర పడిన భోజరాజా మంచెక్రింద త్రవ్వించి చూడగా, అక్కడ నిక్షిప్తం చేయబడిన విక్రమార్కుని సింహాసనం కనిపించిందట !. . . . .

ఆ స్టేషనుయొక్క స్థల మహాత్మ్య మేమిటో యోగానందం అరడజను అరటిపళ్ళు కొనేశాడు. ఆ అరటిపళ్ళ పంపకంలో అందరి చేతులూ పంచామృతం నాక్కున్నట్లు తయారైనాయి.

"సార్ ! ఇక్కడ ఈ స్టేషను పడక ముందెప్పుడో ఈ వూళ్ళో ధర్మయ్య అని ఒక మహాదాత ఉండేవాడట ! ఆయన మృతదేహాన్ని ఇక్కడే ఖననం చేశారట ! ఈ విషయం చచ్చిపోయిన మా తాత చెబుతుండేవాడు. ఆయనకు వాళ్ళతాత చెప్పాట్ట!" అన్నాడు మణి నర్మ గర్భంగా. లేకుంటే పై కథ నాకు స్ఫురించేది కాదు.

అదేమి చిత్రమో టి. టి. ఇ మా పెట్టెలోకి ఎక్కనే లేదు.

రైలు ఆగింది. మే మెక్కిన ఆ ప్యాసింజరు బండి ఇక కదిలిందంటే మా వూరు చేరుకునేంత వరకు మరి ఏ స్టేషనులోనూ ఆగదు. మణి "సార్ ?" అన్నాడు. యోగానందం వాడిచేతికి ఒక చాక్‌పీస్ అందించాడు. మా పెట్టెకు ఇరువైపులా. . . ఫలానా సంస్థవారు నిర్వహించిన నాటికల పోటీలో ఫలానా నాటికను ప్రదర్శించి ఉత్తమ బహుమతి నందుకొన్న కళోద్ధారక నాట్య మండలి జట్టు— దర్శకుడు శ్రీ యోగానందం. . అని వ్రాసేశాడు మణి.

మా వూరి పరిసర ప్రకృతి సౌందర్యం కన్నుల పండుగగా దర్శన మిచ్చేసరికి— యోగానందం రోలింగు కప్పుతో బాటు పైకిలేచి, తలుపు తెరచి, సగర్వంగా స్టేషను వైపు చూస్తూ నిలబడ్డాడు. రైలు స్టేషనులోకి ప్రవేశించగానే — యోగానందం రైలింజను కూత వేసినట్లు— "కళోద్ధారక నాట్య మండలీ...." అంటూ ఖణిల్లున రంకె వేశాడు. మేమందరమూ కిటికీల గుండా తలలు బయట పెట్టి, యోగానందానికి వంతగా "వర్థిల్లాలి !" అన్నాము. ప్లాట్ ఫారమంతా మా విజయ ధ్వానాలకు దిత్తర పోయి, చేష్టలుడిగి మా వైపే చూస్తూ ఉండిపోయింది.

నా జన్మభూమిపై కాలు మోపగానే— నా హృదయం ఆనందంతో పరవళ్ళు త్రొక్కింది. నా వూరు నన్నెన్నడూ పస్తు పెట్టలేదు. హమ్మయ్యా అరణ్యవాసం పూర్తి చేసి వచ్చినట్లుంది.

ఒక వారం గడిచింది. నెలగడిచింది. నెలపైన మరికొన్ని నెలలు గడిచాయి. కాలంలో ఉన్న విచిత్రమల్లా దాని గమన రీతిలోనే. పరకాయ ప్రవేశ విద్యా పారంగతుని వంటివాడు కాలపురుషుడు. పరకాయ ప్రవేశ విద్య నేర్చిన వాడు గోవుగానైనా మారగలడు, వ్యాఘ్రముగానైనా మారగలడు. కాలపురుషుని ప్రజ్ఞా విశేషం కూడ ఇట్టిదే !

నేను లేకుంటే ప్రపంచమే లేదనుకునే యోగానందం, నేను కనిపించని నాడు సూర్యోదయమే కాలేదనుకునే యోగానందం, నాతో ఇష్టాగోష్ఠి జరుపని నాడు ఇంటి వంటలో ఉప్పే లేదనుకునే యోగానందం మమ్మల్ని చూస్తే పాపమన్నట్లు, మాతో మాట్లాడితే నేరమన్నట్లు తొలగిపోజొచ్చాడు. ఔరా, కాలమహిమ ! నేను చేసిన నేరమేముంది ? అతనితో దెబ్బలాడలేదే ?

జమా ఖర్చులను గురించిన లెక్కలడుగలేదే ? మా నాటక రంగానుభవ మనే క్షీరసాగర మథనానంతరం "అయ్యా! అమృతాన్ని నువ్వు త్రాగావే, మా చేత హాలాహలం మ్రింగించావే" అని నోరెత్తి చెప్పుకోలేదే ! ?

ఒక నాడు యోగానందం దారినబోతున్న నన్ను పిలిచాడు. అతని చంకనున్న పుస్తకాన్ని నా ముందు ఆవిష్కరించేశాడు ! అందులో మా నాటకం తాలూకు జమాఖర్చుల వివరాలు వ్రాయబడి ఉన్నాయి. "అర్జునరావ్ ! వాడెవడో కూశాడటనే— మీ డబ్బులంతా నేను కాజేశానని. కాజేయడానికేముందిరా ఇక్కడ ? చిల్లి జేబులో చెయ్యిబెడితే ఫలితం ? నా పైన అపోహలు, అపనిందలు ఎందుకు ? మీ కంత సందేహంగా ఉంటే లెక్క చూచుకోమంటున్నానుగా ! ఒకరి సొమ్ము చిల్లిగవ్వయినా నాకెందుకురా ? నేనేం గతిలేనివాణ్ణా ?" అతడు నన్నే దుయ్య బట్టుతున్నాడో, మరెవరయినా ఆడిపోసుకుంటున్నాడో నాకు అర్థం కాలేదు.

ఆ పుస్తకంలోని జమా ఖర్చుల వివరం ఇది. నాలుగు నెలల చందా ఏభై యారు, బహుమతి అర్థనూట పదార్లు— జమ మొత్తం నూట పదునాలుగు రూపాయలు. రంగులు తయారు చేయడానికయిన ఖర్చు ఇరవై రూపాయలు, వాద్యగాండ్రకు అయిన ఖర్చు ముప్ఫై రూపాయలు, ఆ వూరి నుంచి ఈ వూరికి తిరిగి వచ్చినందుకు ఆరుగురికి అయిన రైలు చార్జీలు నలభై ఎనిమిది రూపాయలు, తరువాత— కళోద్ధారక నాట్యమండలి పునః ప్రారంభమైననాటి పూజ ఖర్చులు, నాటిక మొదటి రిహార్సలు నాటి పూజ ఖర్చులు, ప్రదర్శన నాటి పూజ ఖర్చులు, అరటిపళ్ళు, టిఫిన్లు, తపాలా బిళ్ళలు, జమాఖర్చుల నోటు పుస్తకం వెలతో సహా—మా కోసం ఏరి కూర్చిన ఖర్చుల దండ అది.

ఈ దండ తోనే వేరువేరుగా ప్రతి ఒక్కరినీ అలంకరించాడు యోగానందం.

"ఒరే అర్జునరావ్ ! నువ్వు రమ్మన్న గుడికి వచ్చాను. వాద్యగాళ్ళ కిచ్చినది పదిరూపాయలే— అని ప్రమాణం చేసి చెబుతాను. వాళ్ళకిచ్చినది ముప్ఫై రూపాయలన్న మాట సత్యం కాగలిగిన నాడు రంగులు కలపడానికి ఇరవై రూపాయలవుతాయి, యోగానందం టిక్కెట్లు కూడా కొంటాడు. . . ." అన్నాడు మణి.

ఋతువులు ఆరు.

ఒకటి వసంత ఋతువు. ఇది మార్చి, ఏప్రిల్, మే మాసములలో వచ్చును. ఈ ఋతువులో చెట్లు చిగుర్చును. శుక పికరవములు మానవ హృదయముల కాహ్లాదమ్ము కలిగించుచుండును. రానున్నది గ్రీష్మ ఋతువని దెలుపుచున్న ఎండలు మిక్కుటముగ నుండును. వసంతాగమన కాలముననే ఆంధ్ర వార్తా పత్రికలన్నియు నీటి యెద్దడి, వడగాడ్పుల వలన కలిగిన పశు, నష్టములు మొదలగు వార్తలతోను, నాటక పోటీల ప్రకటనలతోను నిండియుండును.

రెండవది నాటక ఋతువు. ఇది మే, జూన్, జులై మాసములలో వచ్చును. ఈ ఋతువులలో కాకులు ఉస్సిపోయి కా ! హా ! యని అరచుచుండును. నటు లెల్లరొక చోట జేరి మూక యుమ్మడిగా కావు మనుచుందురు. గ్రెక్కెడు నీరు దొరకక కాకులు మొండిగోడలపై గంతులు వేయుచుండును. నాటక తృష్ణతో నటులెల్లరు పురము నుండి పురాంతరమునకు గంతులు వేయుచుందురు. ఆంధ్ర మహానగరములు పవలు ఆతపతీవ్రతను, రేయి విద్యుద్దీపాలంకృత నాటక వేదికలను గలిగి, చూపరుల కన్నులకు మిరుమిట్లు గొల్పుచుండును. కొంద రమాయక నటులకు "అన్నమో రామచంద్రా"యని అల్లాడ వలసిన దుర్గతి కొండొకచో సంప్రాప్త మగుచుండును.

యోగానందం అనే గ్రీష్మతపం మళ్ళీ మమ్మల్ని మాడ్చి వేయడానికి సిద్ధమవుతున్నట్లు నాకు తెలియదు. వసంత కాలారంభంలోనే యోగానందం విశాల వదనం మీద మందహాసం పొటమరచింది. చూపుల్లో వెన్నెలలు మాటల్లో తేనెలు కురిశాయి. అతడు ఏదో వార్తా పత్రికలోని ప్రకటనను చూపుతూ —"ఇది చూచావట్రా అర్జునరావ్? ఈ సారి మరో వూరికి వెళ్ళి ఢంకా మ్రోగించివచ్చే అదృష్టం ఉందిరా మనకు. అదే నాటిక ! అదే మనుషులు ! అంతా అదే ! ఏమంటావ్ ? సులభమంటావా ? కాదంటావా ? ఒరే ! ఈ సారి మన నాటికలో ఏమేమి మార్పులు చేస్తే బాగుంటుందో ఆలోచించు. నీకున్న శ్రద్ధ వాళ్ళకు లేదేమిట్రా ?.. ఏదీ, సాయంకాలం వాళ్ళను పట్టుకువచ్చే బాధ్యత నీది. . ." అంటూ గంటసేపు గడగడా ఉపన్యసించాడు. ఆ సాయంకాలంలోపున అతడు ప్రతి ఒక్కరినీ కలుసుకుని పై మాటలే అనిఉంటాడు.

యోగానందం మాటల పట్ల నేను ఆసక్తి చూపలేక పోయాను. ఆ సాయంకాలం అతనింటికి కూడ వెళ్ళలేదు. తరువాత రెండు మూడు రోజులు బడిదొంగ కోసం వచ్చే బడిపిల్లల్లా నా కోసం వచ్చే వాడు. యోగానందం మళ్ళీ ఓ మారు కనిపించి "నీ వ్యవహారం బలే విచిత్రంగా ఉందిరా బాబూ ! ఎక్కడికి పోతావో, ఎక్కడుంటావో— కంటికైనా కనిపించవు. నీకు తీరిక ఉన్నప్పుడే రిహార్సల్సు పెట్టుకుందాము. మన మంతా కలిసి ఏదో ఒకటి చేస్తూ ఉండాలిరా ! వూరుకో కూడదు. చూడూ—ఈ సారి. మనకు ప్రథమ బహుమతి తప్పదంటున్నాడు. మణి శంకరం, చిట్టి, రాజు అందరూ రావడం, నువ్వు ఒక్కడివి రేకపోయేసరికి వెళ్ళిపోవడం— రోజూ ఇదే వరస! నువ్వుమాత్రం ప్రత్యేకంగాకొంత శ్రద్ధ తీసుకున్నావంటే పది రిహార్సల్సు చాలు !"అన్నాడు.

"ఈ వేసంగిలో నేను బెంగుళూరు వెళ్ళుతున్నానండీ! అక్కడ మా మామయ్య ఏదో ఉద్యోగంలో అనుస్తానన్నాడు." అన్నాను.

"అయ్యో ! నెత్తిన పిడుగు వేశావు కదరా ఎన్ని ఆశలు పెట్టుకున్నాన్రా బాబూ ! నీమీద! లన్ని గంగలో కలిపేస్తున్నావ్!" అంటూ సున్నితంగా మోదుకున్నాడు—యోగానందం. ఆ రోజు బలవంతంగా నన్ను అతడి ఇంటికి తీసుకు పోయాడు.

రెండు రోజుల తర్వాత మళ్ళీ నన్ను ఒత్తిడి చేశాడు అతడు. "నేను చెబితే ముఖస్తుతి అనుకుంటావేమో— ఈ సారి తప్పకుండా నీకు ఉత్తమ నటుడిగా బహుమతి వస్తుందిరా ! ఇదిగో— అవమానమైనా భరిస్తాను గానీ, నువ్వు లేకుండా పోటీలకు నాటికను తీసికెళ్ళటం మాత్రం జరగదు. నువ్వు లేకపోతే నాటకమే లేదు. ఇంకో విషయం చెప్పలేదు కదు నీకు ? నిన్ననే ప్రవేశరుసుము, దరఖాస్తు పంపించేశాను. వారానికి రెండు రిహార్సల్సు పెట్టుకుందాం, చాలు. రేపు మంచిరోజు ! రేపే ప్రారంభిద్దాము."

ప్రతి రోజూ ఈ యోగానందం పీడ నాకు దుర్భరమై పోతున్నది. నా అయిష్టతను అర్థం చేసుకొని గూడా నన్ను ఉపయోగించుకోవడానికి ఏదో ఒక మార్గం త్రొక్కుతూనే ఉన్నాడు. నాటకం అతని కొక సమస్య అయితే కావచ్చుగానీ, నాకు మాత్రం కాదు. నా సమస్యలేవో నాకున్నాయి. అతని సమస్యా పరిష్కారం కోసం నా సమస్యలు అపరిష్కృతంగా నిలిచి పోవాలి. ఇదీ అతని ఉద్దేశం.

అయితే— నాకున్న సమస్యలు మిగిలిన వారికి లేవా అంటే— వారి తత్వాలు వేరు. మణి ! సరదాగా కాలం గడిపివేయడానికి వాడికి ఏదో ఒక వ్యాసంగం ఉండాలి. నాటక రంగంలో కాలక్షేపానికి కొదువలేదు. ఇక, చిట్టి ఎవరు ? ఆకలితో కడంటి పోతున్న ప్రాణాలను "అదుగో బహుమతి" అన్న ఆశామృతంలో నిలుపుకున్నవాడు. శంకరం, రాజు యిరువురూ పాత్రౌచిత్యం కోసం తమ కేశ సౌందర్యాన్ని అర్పించిన వారు; అంతటి మహాత్యాగాలు చేయగలరు గనుక వారినే నటులని అంటుంది యోగానంద నీతి.

ఎదుటివాడి సమస్యలకంటే తన నాటకమే గొప్ప దనుకునే యోగానందం ఒత్తిడిని తప్పించుకోవడం ఎట్లా ? దేవుడు మేలుచేస్తే— బ్రహ్మ ప్రయత్నం చేసినా అతడు నన్ను అందుకోలేనంత దూరాన నాకు ఉద్యోగప్రాప్తి కావాలి!

దేవుడు మేలు చేయడు.

యోగానందం నుండి నాకు విముక్తి కావాలి ! స్వేచ్ఛ కావాలి ! శాంతి కావాలి ! ప్రస్తుతం నాటక రంగం నుంచి నిష్క్రమించగలిగితే— అన్నీ లభ్యమైనట్లే !. . . నా ఈతి బాధకు దూరమైనట్లే.

ఈ క్రింది ఉత్తరాన్ని యోగానందం గారి చిరునామాతో పోస్టులో పడవెయ్యడం ఒక్కటే ఇక కర్తవ్యం !

"మహారాజరాజశ్రీ గురుదేవుల పాదపద్మములకు తమ శిష్య్య పరమాణువు అర్జునరావు ప్రణమిల్లి చేసికొను విన్నపము.

గురువర్యా !

నాకు చెప్పరానంత మోహ మాటము. ప్రాణము పోవుచున్నను ఎదుటి వారికి విముఖముగా మాట్లాడని స్వభావము నాది. ఇంట గెలిచి రచ్చ గెలువు అని కదా అన్నారు పెద్దలు ! ప్రస్తుతము—నాకు —చాల అక్కరతో పరిష్కరించుకొనవలసిన సమస్యలు అనేకములున్నవి. ప్రతిబంధకములకు దూరముగా ఉండిననే— నా ప్రస్తుత ఆశయము కొంత వరకైనా నెరవేరగలదు. కడుపులో చల్ల కదలకుండ, శాంతికి లోటు లేకుండ బ్రతుకు వానికి తప్ప ఇతరులకు నాటకరంగము గోరుచుట్టుమీద రోకటి పోటు వంటిది. కనుక శాంతి కొరకు, సుఖము కొరకు అన్వేషించుచున్న నా మనస్సును నాటక రంగమునకెట్లు అర్పింపగలను? తత్కారణమున— భగవంతుని సాక్షిగా, సూర్య చంద్రాదుల సాక్షిగా, అష్ట దిక్పాలుర సాక్షిగా, నాటక కళా సరస్వతిసాక్షిగా —నా పరిస్థితులు బాగు పడునంత వరకు నాటకములలో ప్రవేశింపరాదని చాలా రోజుల క్రిందటనే తీర్మానించుకున్నాను. మదీయగురువులైన తమరు నా ఈ తీర్మానమునకు భంగము వాటిల్లకుండునట్లు ఆశీర్వదింపవలెననిదీనముగా ప్రార్థించుచునాను.

ఇట్లు— తమ శిష్య పరమాణువులర్జునరావు." ★